# అప్పటి మాట

– "శ్రీవిరించి"



"చూడు, పద్మజా! ఇదంతా అర్థం లేని వాగ్వాదం. నాకు తెలిసినంతవరకూ చెబుతాను విను. అనసూయది మా ఊరే అన్నాను కదా! నేను పెళ్లి చేసుకుందామనే అనుకున్నాను. కాకపోతే ఆమె నన్ను.... !"

శ్రీమంతుడు అవటానికి ముఖ్యమైన మూలసూత్రం పొదుపరితనం. ఇందుకు శ్రీమన్నారాయణే సాక్ష్యం. అతని జీవితాన్ని అర్థం చేసుకునేందుకు ప్రయత్నిస్తే ఎన్నయినా సులభ సూత్రాలు తెలుస్తాయి.

భార్యా, పిల్లలు ఏమడిగితే అది తెచ్చి ఇవ్వడం కాకుండా, వాళ్లకు ఏవేవి అవసరమో అవి మాత్రమే సమకూర్చడం అతని సిద్ధాంతం.

అతి చిన్న వ్యాపారంతో ప్రారంభం అయిన అతని జీవితం ఇప్పుడు, ప్రతి ప్రధాన నగరంలోనూ ఒక శాఖతో విస్తరిస్తున్న గొప్ప సూపర్‌మార్కెట్‌కు ఛైర్మన్ అండ్ మానేజింగ్ డైరెక్టర్‌గా రూపుదిద్దుకుంది.

'నలభై సంవత్సరాల కృషి ఇది. ఒళ్లంతా కళ్లు చేసుకుని వ్యాపారాన్ని బాగా వృద్ధిచేసుకున్నాను. నా కేమీ అక్కర్లేదు. అంతా

ప్రజలకోసమే. వాళ్లకు వాళ్లు ఇచ్చే డబ్బుకు తగిన ప్రతిఫలాన్ని అందించాలనే నా ఆరాటం. లాభం అంటావా, అది ఎలాగూ వస్తుంది. ఇందులో రహస్యం ఏమీ లేదు. సరుకు నాణ్యం అయినదైతే, జనం కళ్లుమూసుకుని మనం అడిగిన డబ్బు మన ముఖాన గిరాటువేస్తారు. దురాశకుపోయి విపరీతమైన లాభాలు వేసుకున్నామో, దుఃఖానికి దూరం లేకుండా దాని ఒడిలోనే నిద్రపోతాం! దురాశ దుఃఖానికి చేటు అని వినలేదా?' అని హెచ్చరిస్తూ ఉంటాడు శ్రీమన్నారాయణ భార్యను, అవకాశం వచ్చినప్పుడల్లా.

అతని భార్య పేరు శ్రీమహాలక్ష్మి కాదు గానీ, దాదాపు దానికి దగ్గరగా వచ్చేదే. పద్మజ.

భర్త చెప్పిన మాటకు జవదాటకుండా ఆమె కాలం గడుపుతూ ఉంది. అంటే ఆమెకు అసంతృప్తి, అసహనం ఉన్నా మనసు పొరల్లోనే దాచుకుంటుందని కాదు. తనకు తెలియని విషయాలు అనేకం ఉన్నాయనీ, అలాంటివాటిలో భర్త చెప్పినట్లుగానే ప్రవర్తిస్తే ఏ చీకూ చింతా లేకుండా ఉంటుందనీ ఆమె చాలా త్వరగానే నిర్ణయం చేసుకోగలిగింది. అదే ఆమె సుఖపడటానికి కీలకం అని కూడా అనుకుంటుంది.

ముగ్గురు కొడుకులూ, ఒక అమ్మాయి వాళ్లకు. అందరికీ చదువులు, ఉద్యోగాలు, పెళ్లిళ్లు అయిపోయాయి. ఎవరిదారిన వాళ్లు వెళ్లిపోయారు. ఎవరినీ తన వ్యాపారంలోకి రమ్మని ఆహ్వానించలేదు శ్రీమన్నారాయణ. వాళ్లకు ఇందుతో అభిరుచి లేదు అని గమనించిన మరుక్షణంలోనే వాళ్లవాళ్ల ఇష్టాలకు అనుకూలంగా పెద్ద చదువులు, అవకాశాలను వెదుక్కుంటూ పైకి పాకుకుంటూ వెళ్లే ఏర్పాట్లను చేశాడు.

"ఒక్కడినైనా నీ వ్యాపారంలోకి రానివ్వు. నీ తరువాత ఇదంతా ఏమైపోతుంది?" అని స్నేహితులు ఎంతోమంది హితబోధలు చేయటానికి చూచినా అతను తన అభిప్రాయం మార్చుకోలేదు.

"నా వ్యాపారం నాది కాదు, ప్రజలది!" అన్నాడే తప్ప ఒక్కడినైనా తన చేతికింద తర్ఫీదుకోసం నిలవనివ్వలేదు.

కొడుకులు, కూతుళ్లు ఎంత దూరంగా ఉంటే అంత చక్కగా ఆప్యాయతలు, అనురాగాలు పెరుగుతాయని అతనికి తెలుసు. ఎప్పుడూ ఒకటేరకం ముఖాలు కనబడుతూ ఉంటే, ఎవరికైనా ఈసడింపులు, వెక్కసాలు తప్పవు.

డబ్బు ఎప్పటికప్పుడు పిల్లలకు ఇవ్వదలుచుకున్నది ఇచ్చేస్తూ, తనకు అవసరం






## వయసెంత?



పలు చిత్రాల షూటింగుల్లో కలిసిన నటీనటులను వయసెంతో చెప్పమని అడిగినప్పుడు వా రిలా సమాధానం చెప్పారు.

జయసుధ: మౌళి, నేనూ మంచి స్నేహితులం. ప్రస్తుతం మౌళి తీస్తున్న 'మాధురి' చిత్రంలోని హీరోయిన్ వయసు 'పదిహేడేళ్లు'. సరిగ్గా పదిహేనేళ్ల క్రితం నాది కూడా అంతే వయసు.



జయప్రద: నా వయసు ఎంతో నాకు సరిగ్గా గుర్తు లేదు కానీ, రెండేళ్ల క్రితం మద్రాసులోని మా షాపింగ్ కాంప్లెక్స్‌పై ఇన్‌కమ్‌టాక్స్ దాడి చేసిన రోజున ఇరవై రెండేళ్ల ఎనభై నాలుగవ నెల ముగిసిన సందర్భంగా సన్నిహితులకు మంచి పార్టీ ఇచ్చాను.



రమ్యకృష్ణ: నేను పదమూడవ ఏటనే చిత్రరంగంలోకి అడుగుపెట్టాను. ఈ పదేళ్లలోనే ఈ స్థాయికి చేరుకున్నానంటే చాలా ఆశ్చర్యం కలుగుతోంది.

మీనా: ఏడేళ్ల వయసులోనే బాలనటిగా రంగప్రవేశం చేశాను. ఇప్పటివరకూ మంచి పాత్రలెన్నో వేశాను. సినిమాల్లోకి వచ్చి అప్పుడే పదహారేళ్లు గడిచాయంటే అస్సలు నమ్మబుద్ధి కావడంలేదు.



రోజా: ప్రతి ఆడపిల్లా పదిహేడవ సంవత్సరాన్ని మరిచిపోదు. ఆ వయసులోనే నేను హీరోయిన్‌గా 'సర్పయాగం'లో నటించాను. మొదటి ఐదేళ్లూ ఒక ఊపు ఊపినప్పటికీ కొంచెం స్పీడు తగ్గి కచ్చితంగా రెండేళ్లవుతోంది.

సౌందర్య: నా వయసు కచ్చితంగా చెప్పాలంటే పదహారేళ్ల వంద నెలలు.

సాక్షి శివానంద్: మొన్ననే ప్లస్ టూ పాసయ్యాను. సాధారణంగా ఆడపిల్లలు ప్లస్ టూను పదిహేడేళ్ల వయసులోనే పూర్తిచేస్తారు. నేను కూడా అలాంటి ఆడపిల్లనే!

రాశి: నా మూడవ ఏటనే 'రావుగారిల్లు' చిత్రం ద్వారా తెలుగు తెరకు పరిచయమయ్యాను. ఆరు నెలల్లోనే ఆ సినిమా పూర్తయి విడుదలైంది. ఆ సినిమా విడుదలైన రోజు నుంచీ కచ్చితంగా లెక్క పెడితే పద్నాలుగవ ఏట 'ప్రేయసీ రావే'లో హీరోయిన్‌గా నటించాను.

007

"ఆ రాజుగాడు హాస్పిటల్లో చాలా సీరియస్ స్థితిలో ఉన్నాడట."
"అదేమిటి....మధ్యాహ్నం ఫలానా మీనాక్షితో ఆ సినిమా హాలువద్ద చూశాను....ఏమైంది?"
"నువ్వు చూసినట్లే ఆ మీనాక్షి వాళ్లాయనకూడా చూశాడట!"

కె.వి. మధుసూదనరావు, కాకినాడ



అయినదిమటుకే వాడుకుంటూ తతిమ్మాదంతా ధర్మకార్యాలకు, ప్రజా సేవాసంస్థలకు విరాళాలుగా ఇచ్చివేయడం అతనికి ఎవరూ చెప్పకుండానే అలవాటు అయిపోయింది. కొత్త ఎకౌంట్లు ప్రారంభించేనాడు.. సున్నకు సున్న, హళ్లికి హళ్లితో మొదలు కావలసిందే వ్యాపారం. నిన్నటి డబ్బంతా ఖర్చయిపోవాలి; సరకు మాత్రమే బాలెన్స్ షీట్లలో నిలవాలి ... అదీ అతని సూత్రం.

గొప్పగా ఆస్తులు సంపాదించడం, ప్రతివూరా వీలైనన్ని భవనాలు కట్టించడం అతనికి సుతరామూ ఇష్టం లేదు.

అంతటితో ఆగలేదు.

ఉన్న ఊళ్లో కూడా స్వంత భవనం లేకుండానే కాలక్షేపం చేస్తున్నాడు ఇప్పుడు. ఊరికే ఇంత పెద్ద ఇల్లు దేనికి? దానికి చాకిరీ చేస్తూ కూర్చోవాలి. పగలంతా దాదాపు నేను వ్యాపారంకోసం దుకాణాలు, ఆఫీసులోనే ఉండిపోతాను. ఉదయం ఒక రెండు గంటలు, రాత్రి ఎనిమిది గంటలు మాత్రం ఉండేదానికి పెద్ద మేడ కేటాయించుకు కూర్చోకపోతేనేం? పిల్లలు, చదువులు, పెళ్లిళ్లు, పేరంటాళ్లు ఉన్నన్నాళ్లూ అవి ఎట్లాగూ తప్పలేదు. ఇప్పుడు ఇంట్లో ఉండేది ఇద్దరే ఇద్దరు. పద్మజకు మాత్రం వంటిల్లూ - ఎంత వంటమనుషులు, పనిమనుషులు ఉంటేనేం గాక ఆ చాకిరీ అంతా ఎందుకు ఈ వయసులో? ప్రతి పూటా ఏమేం చేసుకోవాలి ... అని తలకాయలు ఖరాబు చేసుకోవడం కంటే, హోటలు వాళ్లు తయారుచేసిన శుచి, శుభ్రం అయిన పదార్థాలు తినడం ఒంటికీ మంచిది, బాదరబందీ లేని వ్యవహారం.

పిల్లలు ఎవరిదారిన వాళ్లు వెళ్లిపోవడంతోటే శ్రీమన్నారాయణ చేసిన ఏర్పాటు ఇదీ!

మంచి హోటల్లో ఓ 'సూట్ ఆఫ్ రూమ్స్' నెలవారీ అద్దెకు తీసుకున్నాడు. రోజూవారీ పరిశుభ్రం దగ్గర్నుంచీ, సాంవత్సరిక మెయింటెనెన్స్ వరకూ అంతా హోటలువాళ్లే చూసుకుంటారు. తనకు కావలసినవి పురమాయించి చేయించుకోవచ్చు. 'పొటెన్షియల్ కస్టమర్' గనుక తనకు ప్రత్యేక తగ్గింపు ధరలు కూడా ఉంటాయి. ఇల్లు, వాకిలి, జంఝాటం ... వీటన్నిటితో పోలిస్తే ఈ హోటలు కాపురం మనస్సుకు విశ్రాంతి ఇవ్వడమే కాకుండా ఆర్థిక వసతికి కూడా అనుకూలమైనదిగానే లెక్కతేలింది అతనికి.

"అయితే నాకేమిటి పని?" అని అడిగింది పద్మజ.

"హాయిగా విశ్రాంతి తీసుకో! లేడీస్ క్లబ్‌కు వెళ్లు. పుస్తకాలు చదువుకో. సంగీతం విను, భరతనాట్యాలు చూడు .. మనస్సుకు వికాసం వస్తుంది. అరవై ఏళ్లు ఇంటికి కావలసినవన్నీ అమర్చుకుంటూ నానా యాతనా పడ్డావు కదా! ఇకముందు ఉన్న అరవైఏళ్లూ చాలా రికామీగా గడిపేసెయ్!" అని టూకీగా సమాధానం చెప్పాడు.

అమర్చుకున్న ఇల్లు కావలసినవాళ్లకు అద్దెకు ఇస్తే, హోటలు బిల్లు కాకుండా దానిలోనూ దానధర్మాలు చేయటానికి అవకాశం కనబడింది.

ఇదంతా పొదుపరితనం.

పొదుపరితనం అంటే పీనాసితనం కాదు సుమా! నీకు కావాలనుకున్నది తక్షణమే సమకూర్చుకో. కాకపోతే, అది నిజంగా కావాలా, అక్కర్లేదా అని నిర్ణయం తీసుకునేటప్పుడు మాత్రం బుద్ధిగా 'వివేకం' ఉపయోగించుకో అని శ్రీమన్నారాయణ పద్మజకు తెలియజెప్పాడు.

మనస్సులో ఇరుకు లేకుండా ఉంటే జీవితంలోనూ ఎలాంటి ఇబ్బంది ఉండదు. అదీ విశాలంగా మనముందు పరుచుకుంటుంది అన్నదే అతని సూత్రం.

జీవితం అతి కులాసాగా విలాసంగా జరిగిపోతున్నట్లే లెక్క.

"శతమానం భవతి! అని ఆశీర్వాదం చేశారా లేదా అందరూ మనకు? మనమేం డబ్బు ఇచ్చి చేయించుకోలేదుగా ఈ ఆశీర్వచనాలు! శతమానం అంటే వందయేళ్లు అనుకుంటున్నావా? కాదు. నూట ఇరవైఏళ్లు. మనిషి జాగ్రత్తగా నియమపాలన చేసుకుంటూ రోజులు గడిపితే ఇన్ని ఏళ్లూ హాయిగా బతకటానికి ఏమీ అభ్యంతరం లేదు ఏ దేవుడికీ! ఆరోగ్యం సరిగా చూచుకోక, అలవాట్లు తిన్నగా అమర్చుకోక అందరూ ప్రాణాంతకం చేసుకుంటారు బతుకులు. అర్థాయిష్షులూ, అల్పాయిష్షులూ ... ఈ ఉన్న కొద్దినాళ్లయినా ఈ సూత్రం తెలుసుకోకపోతే వచ్చే జన్మ కూడా ఇలాగే మూసుకుపోతుంది. భారీగా బతుకు, ఇతరులకు భారంగా కాదు ..." అంటాడు శ్రీమన్నారాయణ.

పద్మజకు ఈ మాటలన్నీ అర్థం గాకపోయినా, వీటి పరమార్థం తలకు ఎక్కకపోయినా అతను చెప్పిన పద్ధతినే జీవితాన్ని ఏమీ బరువులు, పరుగులు లేకుండా గడిపివేయటానికి అలవాటు పడిపోయింది.

"ఇవాళ మధ్యాహ్నం రెండు గంటలకు మీకో టెలిఫోన్ కాల్ వచ్చింది!" అంది పద్మజ.

"నేను అప్పుడు ఇంట్లో ఉండే ... అదే హోటలు గదిలో విశ్రాంతిగా ఉండే సమయం కాదుగా! ఎవరో తెలియనివాళ్లు చేసి ఉంటారు!" అన్నాడు శ్రీమన్నారాయణ.

"తెలియనివాళ్లు కాదు. మీకు బాగా తెలిసినవాళ్లే. యాభై ఏళ్ల క్రితం మిమ్మల్ని ఎరుగునట. ఎట్లా ఉన్నారో కనుక్కుందామనీ, వీలైతే ఒకమారు కలుసుకుందామని కాల్ చేశారు."

"ఎవరబ్బా? మగా, ఆడా?" అని అడిగాడు శ్రీమన్నారాయణ అంత వయసులోనూ చిలిపిగా.

"మగవాళ్లయితే సరాసరి వచ్చేసేవాళ్లేగా! ఆడ గనుకనే అనుమతికోసం అడగటం...!" అంది పద్మజ కాస్త బిగువుగానే.

"పేరేమిటన్నావు?"

"నే నింకా ఏమీ అనలేదు. మీరు చెప్పండి చూద్దాం! అవునో, కాదో చెబుతాను!"

"నేనట్లా ఊహించలేనని నీకు తెలుసు గదా, పద్మజా! ఎప్పుడో యాభై ఏళ్ల కిందటి పరిచయం అంటున్నావు. నిన్న జరిగినవే ఇప్పుడు నాకు గుర్తురావు కదా!"

"ఇప్పుడు జ్ఞాపకం లేకపోవడం సహజమే. కానీ పాత సంగతులు మనస్సులో పీఠం వేసుకు కూర్చుంటాయిగా!" అంది పద్మజ, సూటిగా సమాధానం చెప్పకుండా, దాదాపు దెప్పుతున్నట్లుగా.

"పేరు చెబితే నన్నా గుర్తు వస్తుందేమోలెండి! అయినా నాకేం అసూయ లేదు. చెప్పేస్తున్నాను వినండి. పుణ్యమూర్తుల అనసూయాదేవిగారు. ఆమె భర్తపేరు శ్రీకృష్ణదేవరాయలుట. అట్లా చెబితే మీకు త్వరగా జ్ఞాపకం వస్తుందని కూడా ఆమె చెప్పింది!"

"పుణ్యమూర్తుల అనసూయాదేవి, వైఫ్ ఆఫ్ శ్రీకృష్ణదేవరాయలు ..." అని క్షణంసేపు నొసలు నొక్కుకున్నాడు శ్రీమన్నారాయణ.

"ఆఁ.... గుర్తువచ్చింది. చిన్నప్పుడు మా ఊరే వాళ్లదీని! ఇప్పుడెక్కడ ఉంటోందో! నేను మర్చిపోయి కూడా చాలా సంవత్సరాలు అయిపోయింది!" అని నిట్టూర్చాడు

శ్రీమన్నారాయణ.

"నేను అనుకుంటూనే ఉన్నాను, పేరు వినగానే మీరు నిట్టూర్పులు విడుస్తారని. కాకపోతే ఒక్క నిముషం ఆలస్యం చేశారు. అదైనా, నటన కాదని నా కెట్లా నమ్మకం?" అంది పద్మజ వంతంగా.

"చూడు, పద్మజా! ఇదంతా అర్థం లేని వాగ్వాదం. నాకు తెలిసినంతవరకూ చెబుతాను విను. అనసూయది మా ఊరే అన్నాను కదా! నేను పెళ్లి చేసుకుందామనే అనుకున్నాను. కాకపోతే ఆమె నన్ను దగ్గరకి చేరనీయకుండా శ్రీకృష్ణదేవరాయలుతో పెళ్లి జరుపుకుంది. అంతకంటే మరేం విశేషం లేదు. నీవు అసూయపడవలసన అవసరం అంతకన్నా లేదు!" అన్నాడు శ్రీమన్నారాయణ.

పద్మజకు తెలు సు ఈ మాటల్లో ఏమాత్రమూ కల్తీ లేదనీ, వీటిని తాను విశ్వసనీయంగా నమ్మవచ్చుననీ. అయినా మనసులో ఏదో మూల అనుమానం. ఇన్నాళ్లూ తెలియకపోయినా, ఏభై ఏళ్ల క్రిందటి మనిషి మళ్లీ ఎందుకు వస్తోంది ఇప్పుడు?

పద్మజ గంభీరంగా ఉండటం గమనించి శ్రీమన్నారాయణ లాలనగా అన్నాడు "నా మాట నమ్ము, పద్మజా! ఇందులో ఏమీ కల్మషం లేదు!" అతను తన గుండెకాయవైపు కూడా చేత్తో చూపుతూ చెప్పాడు.

కాస్సేపు అయిన తర్వాత "రేపు మధ్యాహ్నం రెండు గంటలకు రమ్మన్నాను!" అంది పద్మజ.

"సాయంత్రం ఆరింటికి రమ్మంటే బాగుండేది కదూ! రెండు గంటలకు ఇంకా నేను దుకాణంలోనే ఉంటాను కదా!"

"ఏమో, అట్లా చెప్పాను. మీరు రేపు వచ్చెయ్యండి, రెండుగంటలకే. అంతగా అయితే తరువాత మళ్లీ వెడుదురుగాని!" అంది పద్మజ. ఆమెకు ఈ సంగతి ఏమిటో త్వరగానే అమీ తుమీ తేల్చుకోవాలని పట్టుదలగా ఉందని గ్రహించాడు శ్రీమన్నారాయణ. అతనేమీ మాట్లాడలేదు.

మరునాడు మధ్యాహ్నం రెండుగంటలు అవుతూండగానే అనసూయ వచ్చింది. హోటలు బాయ్ ఆమెను గదిలోకి తీసుకువచ్చి పద్మజకు అప్పగించి వెళ్లాడు.

పద్మజ ఆమెను చూచి ఒక్క క్షణం నివ్వెరపోయిన మాట యథార్థమే. ఇప్పుడు అరవై ఏళ్ల మనిషే కావచ్చును, అయినా కొట్టవచ్చినట్లుగా కనిపిస్తోంది సౌందర్యం. అప్పుడు ఇంకా ఎంత బాగా ఉండేదో!

అనసూయ చాలా కలివిడిగా మాట్లాడటం మొదలుపెట్టింది. "ఏడీ శ్రీమన్నారాయణ! నేను వస్తానని చెప్పినా దుకాణానికి వెళ్లాడా? అవును, అతను అలా చేయకపోతేనే నేను ఆశ్చర్యపడతాను. ఊఁ... సరే, నీ సంగతీ ... మీ కుటుంబ వ్యవహారాలు అన్నీ చెప్పు!" అంటూ పద్మజను ఆరాటపెట్టసాగింది.

"వచ్చేస్తారు. ఇంకో అరగంటలోనన్నా వారు దుకాణంనుంచి వస్తారు. రాకపోతే కబురుచేద్దాంలెండి! ముందు మీరు తాపీగా కూర్చోండి!" అంది పద్మజ పెద్దరికం మీద వేసుకుని.


పద్మజ బింకం ఏమాత్రం సాగలేదు, అనసూయ కలివిడితనం ముందు.

"శ్రీమన్నారాయణ చెప్పాడా లేదా నీకు? నన్ను గురించి, ఏమన్నాడు?" అని సూటిగా అడగడంతో పద్మజకు ఏం సమాధానం చెప్పాలో తెలియక ఉక్కిరిబిక్కిరి అయిపోయింది.

"నీకు ఏమీ చెప్పి ఉండడులే! ఉత్తి పిరికి మనిషి. నాకు తెలుసుగా! సరే, పద్మజా ... నేను చెబుతాను విను; శ్రీమన్నారాయణ నన్ను పెళ్లి చేసుకుందాం అనుకున్నాడు. కానీ నేను ఒప్పుకోలేదు. అప్పటికే శ్రీకృష్ణదేవరాయలుగారిని మోహించాను నేను. శ్రీమన్నారాయణ చెబుతూనే ఉన్నాడు ... అతను నీకు పనికిరాడు; నీవు అతనితో సుఖంగా ఉండలేవు ... నీ జీవితం దుఃఖభాజనం చేసేస్తాడూ అని!"

పద్మజ గుడ్లు అప్పజెప్పి వింటూ ఉంది.

"పద్మజా! నువ్వు నమ్ముతావో లేదో గానీ, శ్రీమన్నారాయణ నాకు చేసిన హితోపదేశాలన్నీ నేను 'అతను అసూయకొద్దీ చెబుతున్న మాటలు' అనుకున్నాను. ఎట్లాగైనా శ్రీకృష్ణదేవరాయలును



టీచర్ అంది గోపీతో..."టిఫిన్ తినగానే మూతి తుడుచుకోవాలని తెలీదూ...నీ మూతి చూసే చెప్పచ్చు....నీవేం తిన్నావోనని."

"ఏం తిన్నానో చెప్పండి చూద్దాం?"

"ఉప్మా!"

"ఏం కాదు...అది నిన్న తిన్నాను. ఇవ్వాళ ఇంకా ఏం తిన్లేదు."

కె.వి. మధుసూదనరావు, కాకినాడ

తప్పించేసి నన్ను పెళ్లి చేసుకోవడం కోసం ఏవేవో కబుర్లు చెబుతున్నాడనుకున్నాను ... కానీ, నేను చాలా మోసపోయాను సుమా! ఆ సంగతి తెలుసుకునేటప్పటికి ఎంతో ఆలస్యం అయిపోయింది. పడవ ఒడ్డుకు రాలేనంత దూరం సముద్రంలో ... లోపలకు వెళ్లిపోయింది!"

పద్మజ 'అయ్యో, పాపం!' అనుకుంటోంది మనసులో. పైకి ఎలా రెస్పాండ్ చేయాలో తెలియడంలేదు. తనకంటే నాలుగైదేళ్లయినా పెద్దదే అయి ఉంటుంది ఈమె! నేను ఏమని ఓదార్చగలను? అనుకుని మాటలు గొంతులోనే కూరుకుంటోంది.

అనసూయ ఇంకా చెప్పుకుపోతోంది. "అతనితో పదేళ్లు ఉన్నాను, కష్టమో సుఖమో నేను ఇప్పుడు చెప్పలేను గాని. పదేళ్ల కాపురంతోనే నా పసుపు కుంకుమలకు ఎసరు వచ్చేసింది. అతని దుర్వ్యసనాలే అతన్ని బలి తీసుకున్నాయి. నా కర్మకు నేను ఏడుస్తూ ఉండిపోయాను. తరువాత ... జీవితంలో ఎన్నో కష్టాలు పడ్డాను! ఎన్నో అవస్థలు గట్టెక్కాను! అబ్బ, పగవాళ్లకైనా అలాంటి కష్టాలు వద్దు! ఇప్పటికీ తలుచుకుంటే ఎలా నెగ్గుకు రాగలిగానా అని ఆశ్చర్యం అనిపిస్తుంది నాకే ... సరే ... ఏదో చుట్టపుచూపుగా ఈ ఊరికి రావడం, ఇక్కడే శ్రీమన్నారాయణ ఉన్నాడని తెలియడం అంతా తమాషాగా జరిగిపోయిందనుకో! మళ్లీ రేపు వెళ్లిపోతాను మా ఊరికి. ఏడీ శ్రీమన్నారాయణ? ఇంకా రాలేదు చూచావా! కబురు చేస్తావా? అసలు వస్తానన్నాడా....?"

పద్మజ తలఎత్తి ఆమె ముఖంలోకి నేరుగా చూస్తూ, "అన్ని కష్టాలు ఎందుకు పడ్డారు? ఆ బాధలు, ఇబ్బందుల సమయంలో శ్రీమన్నారాయణ గుర్తురాలేదా మీకు?" అనడిగింది. ఇది ఓదార్పో వేళాకోళమో ఆమెకే అర్థం కాలేదు.

"గుర్తురాకేం? బాగానే గుర్తున్నాడు. కాకపోతే నాకు ముఖం చెల్లక అతన్ని సహాయం అడిగేందుకు సాహసించలేకపోయాను. ఇప్పుడు ఏ సహాయమూ అవసరం లేదు గనుక, కనీసం సానుభూతి కూడా కోరుకోను గనుక ధైర్యంగా రాగలిగాను!" అంది అనసూయ.

"మీరు ఇన్నాళ్లూ రాకుండా ఉండటమే, నాకు చేసిన మహోపకారం అనుకుంటున్నాను!" అంది పద్మజ అతి నిదానంగా.

అనసూయ ఆమె మాటలకు ఏదో సమాధానం చెబుదాం అనుకుంటూ ఉండగానే శ్రీమన్నారాయణ తలుపు తెరుచుకుని గదిలోకి ప్రవేశిస్తూ కనిపించాడు. ■